# Press Statement on Armenia Azerbaijan Conflict

October 01, 2020

## ఆర్మేనియా అజర్‌బైజాన్ వివాదంపై పత్రికా ప్రకటన

అక్టోబర్ 01, 2020

ఆర్మేనియా-అజర్‌బైజాన్ సరిహద్దులోని నగార్నో-కరాబఖ్ ప్రాంతంలో ఘర్షణలు తిరిగి చెలరేగాయన్న కలవరపరిచే వార్తలను మనం చూశాం. 27 సెప్టెంబర్ 2020 తెల్లవారుజామున జరిగిన ఈ ఘర్షణల కారణంగా ఇరువైపులా మరణాలు చోటుచేసుకున్నాయి.

ప్రాంతీయ శాంతి మరియు భద్రతకు ముప్పుగా పరిణమించిన ఈ పరిస్థితిపై భారత్ ఆందోళన చెందుతోంది. ఇరు పక్షాలు కూడా తక్షణం ఘర్షణలను నిలిపివేసి, సంయమనాన్ని పాటించాలని అలాగే సరిహద్దులో శాంతిని కొనసాగించేందుకు సాధ్యమైన చర్యలన్నీ తీసుకోవాలని మేం పునరుద్ఘాటిస్తున్నాం. ఎలాంటి వివాదానికైనా దౌత్యపరమైన సంప్రదింపుల ద్వారా శాంతియుతంగా మాత్రమే పరిష్కారం లభిస్తుందని భారత్ విశ్వసిస్తుంది.

ఈ నేపథ్యంలో, ఆర్మేనియా మరియు అజర్‌బైజాన్ల మధ్య వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం ఓఎస్సీఈ మిన్స్క్ గ్రూపు చేస్తున్న ప్రయత్నాలకు మేం మద్దతిస్తున్నాం.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 01, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.